

మంత్రి రాంప్రసాదరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ cut చేస్తున్న అనుపల్లి రాంప్రసాదరెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 20 మార్చి 2025




రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు డా. లక్ష్మి ప్రసాద్ రెడి జన్మదిన వేడుకలు టీడీపీ పార్టీ కార్యాలయం లో అభిమానులు నాయకుల మధ్య ఘనంగా జరిగాయి

# ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు





**రాయచోటి మార్చి 19 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసా ద్ రెడ్డి ఇరువురి జన్మదిన సందర్భంగా బుధవారం అన్నమయ్య జిల్లా జాతీ య బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షురాలు దివిటి పద్మ యాదవ్ అన్నారు. తెలుగు దేశం పార్టీ ఆఫీస్ నందు బుధవారం కేకు కట్టింగ్‌కు, కాలేజీ నందు జరిగిన అన్నదాన కార్యక్రమంకు, బిసి బాలికల వసతి గృహమునందు బాలికలతో కలిసి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిల ఆయు రారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు, ఆనందాలు ఇవ్వాలని, వారు కుటుంబంతో సం తోషంగా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు.

## అక్రమ నిర్మాణాలను ఆపేదేవరు...?



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఫైల్ ఫోటో

**సంబేపల్లె మార్చ్ 19 ప్రభాతవార్త:**

ఏ స్థాయి అధికారి చెబితే మాకేమి ఆక్రమించుకున్న భూములలో నిర్మాణాలను చేపడుతూనే ఉంటాం...ఎవరు ఏం చేస్తారో చేసుకోండి అనేలా సంబేపల్లి మండల పరిధిలోని మోటకట్ల సమీపంలో కబ్జాకు గురైన భూమిలో అక్రమ నిర్మాణాల కట్టడాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్రమ కట్టడాలను నిలిపివేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. ఇందుకోసం ఆర్డీవో ను విచారణ అధికారిగా కూడా నియమించారు. సాక్షాత్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. అత్యున్నత స్థాయి జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశించినప్పటికీ ఈ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. అక్రమ దారుల్లో పొజిషన్ సర్టిఫికెట్ లు పొంది నిబంధనలకు విరుద్ధంగా కొందరు ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలుసి గత ఏడాది నవంబర్ 7న జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరి సంబేపల్లి మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో మండల పరిధిలో మోటకట్ల సమీపంలోని చిత్తూరు కడప జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న 467 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలుసుకొని ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కబ్జాకు గురైన భూమి గురించి స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని రెవెన్యూ అధికారులు ఆదిశగా వ్యవహరించాలని వారికి కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కబ్జాదారులైతే రెవెన్యూ సిబ్బంది హెచ్చరిస్తున్నప్పటికీ ఎంచక్కా తిరిగి ఆ సర్వే నెంబర్ లో అక్రమ కట్టడాలు చేపట్టారు. జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ చెప్పినా వినకుండా వీరు అక్రమ నిర్మాణాలు కడుతున్నారంటే ఇంకా ఎవరు చెబితే వింటారో అని పలువురు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా అక్కడ నిర్మాణాలు కాంప్లెక్స్ లాగా నిర్మిస్తూ తొలి దశగా కట్టిన ఇంటిమీద ఎలాంటి అనుమతులు లేకుండానే మరో ఇళ్ళు నిర్మాణానికి సిమెంట్ పిల్లర్లు వేస్తున్నారు. దీనిని కమర్షియల్ గా వాడేందుకు నిర్మాణాలు చేపట్టారు నిత్యం జాతీయ రహదారి పక్కనే ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపడుతుడడం పట్ల రెవెన్యూ అధికారుల తీరు పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఇలా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తే, కబ్జాదారులలో ఇంతలా బరితెగిస్తే ప్రభుత్వ భూములకు రక్షణ ఎవరని విమర్శలు ఉన్నాయి. ఇలాంటి విమర్శలకు సమాప్తం పలకాలంటే ఇటీవల పీలేరు, రాజంపేటలో జరిగిన విధంగా జరిగితే తప్ప వారి అక్రమ నిర్మాణాలు ఆగవని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఈ విషయం పై తహసీల్దార్ ఏమన్నారంటే అక్రమ కట్టడాల విషయం పట్ల మండల తహసీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి ని వివరణ అడగ్గా ఆ భూమిలో అక్రమ కట్టడాలు నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. గతంలో ఉన్న తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపినట్లు తెలిపారు. అక్రమ కట్టడాలు జరగానీయకూడదను ఆదేశించడం జరిగిందన్నారు. పొజిషన్ సర్టిఫికెట్ లు ప్రభుత్వ భూమిలో ఇచ్చేందుకు అనుమతులు లేవన్నారు. ఇదే విషయం పట్ల జిల్లా కలక్టర్ విచరణాధికారిగా ఆర్డీవో ను నియమించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అక్కడ మళ్ళీ కట్టడాలు జరుగుతున్నట్లు తన దృష్టికి రాలేదని, వించారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకుంటామని తెలిపారు.

### పూర్తయిన పల్లె పండుగ పనులను

## ఉగాది రోజున ప్రారంభించాలి

**రాయచోటి, మార్చి 19 ప్రభాత వార్త**



పూర్తయిన పల్లె పండుగ పనులను ఉగాది రోజున ప్రారంభించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల వారికి పిల్ల నిర్మాణానికి ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందిలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్ని మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది, వీఆర్వోలు, సర్వే సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది తదితరులతో పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన అర్జీలు, రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన అర్జీలు, రీ సర్వే, ఇళ్ల పట్టాల రీ వెరిఫికేషన్, పల్లె పండుగ కార్యక్రమాలు, ఎన్టీఆర్ హౌసింగ్, పి 4 సర్వే, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 17 రకాల అంశాలను ఆధారంగా చేసుకొని అనర్హులను తీసివేయాలని, అర్హులకు మాత్రమే ఇళ్ల పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలు మరియు రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన అర్జీలపై సమీక్షిస్తూ అర్జీలను త్వరితగతన నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమాలు మరియు నరేగా పనుల పై సమీక్షిస్తూ దాదాపు 95 పనులు పూర్తయ్యాయని ఎంపీడీవోలు అందరూ మంచి పురోగతి సాధించారని అభినందించారు. పూర్తి అయిన పల్లె పండుగ పనుల ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని, వారిని ఆహ్వానించి ఉగాది రోజున ప్రారంభించాలని సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్ల నిర్మాణాల పై సమీక్షిస్తూ ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకొని ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. పి4 సర్వే పై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభల నిర్వహణ అనంతరం ఆర్థిక పిరమిడ్ లో దిగువన ఉన్న 20 శాతం లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య సినిమాపై ఎస్పీకి ఫిర్యాదు చేశా

### ప్రాణ హాని వుంది.... రక్షణ కల్పించాలని కోరా

### వివేకా హత్య కేసులో ఏ2 వై సునీల్ యాదవ్



ఎస్పీని కలవడానికి వెళ్తున్న సునీల్ యాదవ్

**పులివెందుల,మార్చి19,ప్రభాతవార్త :**

తన కుటుంబం గురించి వక్రీకరిస్తూ " హత్య" సినీమా తీశారని, వెంటనే ఆ సినీమాను నిలుపుదల చేయాలని, తనకు ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్‌ను కలసి విజ్ఞప్తి చేసినట్లు మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ2గా వున్న వై సునీల్ యాదవ్ తెలిపారు. బుధవారం సునీల్ యాదవ్ జిల్లా ఎస్పీని కలిశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "హత్య " సినీమాలో నా పైన , నా తల్లి పైన వారు కావాల్సిన విధంగా చిత్రీకరించు కున్నారని ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఆ సినీమాను ఆపివేయాలని కోరామన్నారు. హత్య చేసింది నలుగురే అంటున్నారని, నలుగురే అయినప్పుడు అది నిజం అయినప్పుడు 8 మంది అని ఫెస్‌బుక్, వాట్సాప్‌లలో ఎందుకు పెడుతున్నారు నలుగురే అని వ్రాసుకోవచ్చు కదా అన్నారు. హత్య చేసింది నలుగురే అని ఈ విధంగా చేస్తే మేము సొసైటీలో ఎలా తిరగాలన్నారు. 39 నెలలు జైలులో వుండి బయటకు వచ్చి ఈ విధంగా నరకం అనుభవిస్తుంటే తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరిగి హత్య సినిమా చిత్రీకరించడం సరికాదన్నారు. వివేకా హత్యకు సంబంధించి నాకు తెలిసిన విషయాలు ఎస్పీకి తెలిపామన్నారు. ఎస్పీ రెఫర్ చేస్తామని చెప్పారన్నారు. ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని కోరడంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తనకు గన్మెన్ సౌకర్యం లేదని, రెండు రోజుల క్రితం ఇంటి వద్ద పికెట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కేసుకు సంబందించి తాను చేస్తున్న లీగల్ ఫైట్ కొందరికి నచ్చడం లేదన్నారు. అందరి లాగా సైలెంట్ గా కూర్చోలేన ని, నా లీగల్ ఫైట్ నేనే చేసుకుంటు అన్నారు. ఆ వ్యక్తుల పేర్లు ఎస్పీకి తెలిపామన్నారు. బయట వ్యక్తులు కొందరు తనను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కొంత మంది వ్యక్తుల వల్ల తనకు ప్రాణహామీ వుందని, ఏమి జరిగినా వారే బాద్యులు అవుతారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొందరు వ్యక్తుల మాటలు వినలేదని జైలులో ఇబ్బందులు పడ్డానన్నారు. ఎవరు నీకు ఇబ్బందులు పెట్టింది అని విలేకరులు ప్రశ్నించగా గత ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టారన్నారు. నాలుగు సంవత్సరాలు జైలులో వున్నప్పుడు నోరు విప్పలేదని ఇప్పుడు నోరు విప్పడంతో కేసులో వున్న వారికి నచ్చడం లేదన్నారు. నేను బయటకు వచ్చి చెప్పడం సరికాదని అంటున్నారని కానీ చెప్పడం నేను కరెక్టే అని అనుకుంటు న్నానన్నారు. మాలాంటి సామాన్య కుటుంబాలు పెద్ద కేసులో ఇరుకున్నప్పుడు మా పోరాటం మేము చేసుకోవడం తప్పు లేదన్నారు. కేసు త్వరలో తేలుతుందన్నారు. మళ్ళీ విచారణ మొదలైంద న్నారు.న్యాయస్థాన పరిధిలో దీన్ని హత్య అంటరాని అన్నారు.ఇంకొకటి, మీ దగ్గర డబ్బు వుండవచ్చు, రేపు వుంటుందో లేదో తెలియదని, నేను బ్రతికి వుంటానో లేదో కూడా తెలియద న్నారు. నా గురించి ఏమైనా వ్రాసుకో వచ్చు కాని నా తల్లి పై వ్రాయడం సరికాదన్నారు. జైలులో బెదిరింపులు, బయట బెదిరింపులకు సంబంధించిన వివరాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని. రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామ న్నారన్నారు.ఈ కేసు ముందే మీరే పసిగడుతారని విలేకరులను ఉద్దేశించి సునీల్ యాదవ్ అన్నారు. మీ పరంగా చెప్పుకోలేక పోవచ్చన్నారు. ఈ కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి గురించి నేను మాట్లాడలేను, ఆయన న్యాయస్థానం పరిధిలో వున్న వ్యక్తి అన్నారు. తాను న్యాయ స్థాన బిక్షతో బయటకు వచ్చిన వ్యక్తి అని వారి గురించి నేను ఏమి మాట్లాడలేనన్నారు. ఈ కేసులో నేను బయటకు రాలేక నేను, నా ఫ్యామిలీ చాలా ఇబ్బంది పడ్డామన్నారు.

## నాటు బాంబుల కలకలం

**పీలేరు మార్చి 19 ప్రభాతవార్త:**



విద్యుత్ కంచెను ఏర్పాటు చేసిన దృశ్యం

నాటు బాంబుల కలకలం సృష్టించిన సంఘటన పీలేరు మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు వివరాలు.... మండలంలోని అగ్రహారం పంచాయతీ ఎనుములవారిపల్లెకు చెందిన గుట్టకాడ వెంకటేశ్వరరాజు గ్రామ సమీపంలోని ఎకరా పొలాన్ని కౌలుకు తీసుకుని వేరుసెనగ పంట సాగు చేశాడు. అడవి జంతువుల నుంచి పంటను కాపాడుకోవడానికి ఇతను పొలం చుట్టూ విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసి నాటు బాంబులను కూడా పెట్టాడు. మంగళవారం రాత్రి అడవి జంతువు ఒకటి ఈ నాటు బాంబులను కొరికి అక్కడికక్కడే మృతి చెందింది. ఇదే విషయాన్ని గ్రామస్థులు 112 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని వివరించారు. బుధవారం సమాచారం అందుకున్న సీఐ యుగంధర్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకుని అనుమానితులను పోలీసు స్టేషన్ కు పిలిపించి విచారిస్తున్నారు. ఇదే పంచాయతీ కమ్మమిట్టపల్లెకు చెందన ఒక రైతు పోలానికి తీసిన విద్యుత్తు తీగలు తగిలి ఒక అడవి జంతువు మృతి చెందింది. గుర్రంకొండ మండలంలో అడవి జంతువుల నుంచి పంట పొలాలను కాపాడకోకడానికి నాటు బాంబులు పెట్టగా ఒక ఆవు బాంబును కొరకడంతో నోటి బాగం పూర్తిగా చిద్రమైంది.

## భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మార్చి 19 ప్రభాతవార్త.**



భార్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్తను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రాయచోటి ఇన్చార్జి డిఎస్పి కొండయ్య నాయుడు తెలిపారు. డిఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బెల్గావి జిల్లా బాటకుటి తండా చెందిన సంగీత (25), అదే ఊరికి చెందిన కుమార్ ను ప్రేమించి రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకుంది. ఈ దంపతులిద్దరూ ఏడాదన్నారు క్రితం జీవనోపాధి కోసం గుర్రంకొండ మండలం మర్రిపాడులో హరినాధ గుప్తాకు చెందిన రైస్ మిల్లులో పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా కుటుంబ సమస్యలపై భార్యా భర్తలిద్దరూ ఘర్షణ పడేవారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి ఘర్షణ పడిన ఇద్దరు వేరువేరుగా నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో నీళ్లు తాగడానికి కుమార్ నిద్ర లేచాడు. అదే సమయంలో నీళ్ల కోసం వచ్చిన భార్య సంగీతతో ఘర్షణ పడ్డాడు. ఆ సమయంలో దిండును సంగీత తలపై ఉంచి ఊపిరి ఆడనీయకుండా చేసి హత్య చేశాడు. సంగీత మృతి చెందిన అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించడం కోసం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసి వేలాడతీశాడు. గ్రామస్తులు అందరికీ తన భార్య ఆత్మహత్య చేస్తుందని నమ్మించాడు. అయితే గ్రామంలో సంగీతది హత్యగా చర్చించుకోవడంతో విషయం తెలిసిన విఆర్వో వాయల్పాడు సిఐ కి ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు వాయల్పాడు సిఐ ప్రసాద్ బాబు, గుర్రంకొండ ఎస్సై మధు రామచంద్రుడు లు దర్యాప్తు చేసి సంగీతాది హత్యగా నిర్ధారించారు. దీంతో హత్యకు పాల్పడిన కుమార్ ను అదుపులోకి తీసుకుని విచారించగా, తానే హత్య చేసినట్లు అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. కుమార్ ను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. ఈ హత్య కేసు కు సహకరించిన వారిపై కూడా విచారణకు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు.

## టమోటా ధరల పతనంతో రైతులు ఆందోళన

**మదనపల్లె, మార్చి 19 ప్రభాతవార్త :**



టమోటా ధరలు పతన దశకు చేరుకోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు లక్షలాదిరుపాయలు నష్టపోతున్నారు. నెలరోజులుగా టమోటాకు ధరలు లేక రైతులు పొలాల్లోనే టమోటాలను వదిలివేస్తున్నారు. గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. బుధవారం మార్కెట్‌యార్డులో 10కిలోల టమోటా బాక్స్ రూ.60నుంచి 80ల వరకు పలికింది. కిలో టమోటా మార్కెట్‌లో కేవలం రూ.6లు మాత్రమే పలికింది. టమోటా దిగుబడి తక్కువుగా వస్తున్నా బయట ప్రాంతాల్లో డిమాండ్ లేకపోవడం వల్ల ధరలు రోజు రోజుకు తగ్గుతున్నాయి. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో టమోటాను రైతులు జీవనాదారపంటగా సాగు చేస్తారు. ఏప్రిల్ వరకు ఇవే ధరలు కొనసాగితే రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు. మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపార లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి టమోటాలు కేరళ, ఒడిస్సా, తమిళనాడు,కర్నాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. టమోటాకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**గాలివీడు, మార్చి 19(ప్రభాతవార్త):**

రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం గాలివీడు మండలం పందికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని బత్తినవాండ్లపల్లెలో సర్వే నంబర్ 106లో రైతు బి.ఇరగంరెడ్డి, బి.వెంకటరమణారెడ్డికి చెందిన 75 సెంట్ల భూమిలో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయి.. అందులో డ్రైలాండ్, వెట్ ల్యాండ్ విస్తీర్ణం ఎంత.. రీసర్వే ఎప్పుడు మొదలుపెట్టారు... ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో రీసర్వే చేశారు.. ఇంకెంత చేయాలి తదితర వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సదరు గ్రామంలో రీసర్వే చేయాల్సిన భూములు, పూర్తి చేసిన వివరాలు తహసీల్దార్ భాగ్యలతో వివరించారు. రీసర్వే ప్రక్రియలో అదికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములు తదితరాలను పక్కాగా సర్వే చేయాలని చెప్పారు. ఏ రోజుకారోజు వెక్టరైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో సర్వే ప్రక్రియపై ముఖాముఖి మాట్లాడారు. వారికున్న విస్తీర్ణం, సర్వే చేసిన కొలతలు సరిపోతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఆర్ఐ బాలాజీ, మండల సర్వేయర్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపు ఆపండి

### పార్లమెంటులో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల ,మార్చి 19,ప్రభాతవార్త**



ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప నుంచి అమరావతికి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ ప్రక్రియను ఆపాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పార్లమెంటులో కోరారు. 2006 లో కడప కేంద్రంగా ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, 550 బ్రాంచులలో 4600 కోట్ల మేర లావాదేవీల జరుగుతున్నాయని ఈ కార్యాలయం పరిధిలో 3,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. వైయస్సార్, అన్నమయ్య అనంతపురం, సత్య సాయి, కర్నూల్ , నంద్యాల , నెల్లూరు, బాపట్ల, ప్రకాశం, తిరుపతి వంటి 10 జిల్లాలకు అనుకూలంగా ఉందని ప్రస్తుతం అమరావతికి తరలించడం వల్ల రాయలసీమ జిల్లాల వారికి దూరం పెరుగుతుందన్నారు. కడప కేంద్రంగా కార్యాలయం ఉండడం వల్ల అన్ని జిల్లాలకు అనువుగా ఉంటుందని తరలింపును ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓ బేకరీ యజమాని ఐపీ వేయనున్నట్లు పుకార్లు

**పీలేరు మార్చి 19 ప్రభాతవార్త :**

పట్టణంలో త్వరలో ఓ బేకరీ యజమాని ఐపీ వేయనున్నట్లు బుధవారం స్థానికంగా పెద్దఎత్తున పుకార్లు వ్యాపించాయి. గడిచిన 33 ఏళ్లుగా చెందిన ఓ వ్యక్తి పీలేరులో బేకరీ నడుపుతున్నాడు. చిన్నతనం నుంచి ఇక్కడే ఉండడంతో అతను స్థానికుల్లో బాగా కలిసిపోయాడు. అతని తండ్రి హయాం నుంచి బేకరీ వ్యాపారం ఉండడంతో స్థానికులు అతనికి పెద్దఎత్తున అప్పులు ఇచ్చారు. అయితే ఇటీవల వ్యాపారంలో నష్టాలు రావడంతో అతను అధిక వడ్డీలకు పెద్దఎత్తున అప్పులు చేసినట్లు సమాచారం. బేకరీ బుధవారం మూతపడడం, అప్పు తీసుకున్న సమయంలో రుణదాతలకు ఇచ్చిన సెక్యూరిటీ చెక్కుల విషయంలో పలువురికి నోటీసులు రావడంతో ఈ విషయం బయటకు పొక్కింది. తన చెక్కులు చోరీకి గురయ్యాయని, తన చెక్కులు ఇతరుల వద్ద ఉంటే అవి చెల్లవని అతను నోటీసులు పంపడంతో తాము మోసపోయామని చాలా మంది రుణదాతలు గ్రహించారు. అతని బేకరీ మూతపడి ఉండడం, ఇంటి వద్దగానీ, అతని వంటశాల వద్దగానీ ఎవరూ లేకపోవడంతో అతను పరారైనట్లు అనుమానిసున్నారు. ఐపీ దాఖలు చేసే ఆలోచనతోనే అతను చెక్కుల గురించి నోటీసులు ఇచ్చాడని, త్వరలోనే రుణదాతలు అందరికీ ఐపీ నోటీసులు వచ్చే అవకాశం ఉం దని తెలిసింది. ఈ విషయంపై పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ కొంత మందికి లీగల్ నోటీసులు వచ్చిన మాట వాస్తవమేనని, వాటిని తీసుకుని కొంత మంది తమను సంప్రదించారని, అయితే లీగల్ నోటీసులకు కోర్టు ద్వారానే సమాధానం ఇవ్వాలని చెప్పామని వివరించారు. బాధితులు స్పష్టమైన ఆధారాలతో సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## వైఎస్ఆర్ పేరు కొనసాగించడం ఆనందకరం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మన జిల్లా పేరు లో కడప అనే పదాన్ని పునరుద్ధరించి, వైఎస్ఆర్ పేరు కొనసాగిస్తూ జిల్లా పేరును "వైఎస్సార్ కడప" జిల్లాగా మార్పు చెయాలని నిర్ణయం తీసుకోవటం ఆనందకరమని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ, శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కడప అంటే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి తొలి గడప అని మనందరికి తెలుసని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కడప ని జిల్లా పేరు లో పునరుద్ధరణ చేయడంతో పాటు కడప జిల్లా కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ను రాజకీయాలకతీతంగా కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నామని వివరించారు. ఈ విషయంలో ఆయన కూటమి ప్రభుత్వానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, కడప పేరుకు ఉన్న విశిష్టతను, చారిత్రక నేపథ్యాన్ని సంరక్షించాలని కోరారు.

## ఆధరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

జమ్మలమడుగు, మార్చి 19, ప్రభాతవార్త:



ఆధరణ త్రి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనం లో ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఆధరణ త్రీ పథకానికి సంబంధించి బీసీ కులాల కులవృత్తులు/చేతి వృత్తులకు సంబంధించిన సంఘ నాయకుల వారికి వారి వృత్తికి అవసరమైన పనిముట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఉన్నసా మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన కుల వృత్తులు/చేతి వృత్తులు ఆధునిక పనిముట్ల కొరకు వృత్తుల వారిగా పేర్లు ఇవ్వాలని కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

జమ్మలమడుగు, మార్చి 19, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలో బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) అనుబంధం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్, జమ్మలమడుగు సీఐటీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి విజయ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఇంజినీర్ సెక్షన్ కార్మికులు 20 సంవత్సరాల నుంచి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలు చేసి మధ్య దళారీ వ్యవస్థను తెస్తోందన్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తే కానీ 5, 6 నెలలకు జీతాలు ఇవ్వరని మండిపడ్డారు. గత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని చెప్పి మాట తప్పి అందరిని ఆప్కాస్‌లో పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేసినా అభ్యరంతరం లేదని కానీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు చెబుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఏప్రిల్ 9న జమ్మలమడుగు మున్సిపల్ పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు బి.నాగన్న, మున్సిపల్ యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష యాత్ర విజయవంతంపై హర్షం

వేంపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :



భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్ అద్భుతమైన అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసి భూమి పైకి తిరిగివచ్చిన సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం వేంపల్లి లోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక ఖిస్టారైనర్‌ఖిలో సునీత, విల్మోర్ లు ఐఎస్ఎస్ కు వెళ్లారని అయితే 8 రోజుల్లో పూర్తవాల్సిన ఈ అంతరిక్ష ప్రయాణం స్టారైనర్ లో సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలల పాటు పొడగించబడిందని చెప్పారు. అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళా వ్యోమగామిగా సునీతా విలియమ్స్ కొత్త రికార్డు నెలకొల్పారని, ఆమె పేరు అంతరిక్ష పరిశోధనా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, సునీతా విలియమ్స్ వంటి మహనీయులు దేశ యువతకు ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తారని దాసరి రవిశంకర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యులు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్య పరిష్కరించండి

వేంపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :



వేంపల్లి ఆర్. టి.సి బస్టాండును ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వేంపల్లి బస్టాండు వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు 40 వేల జనాభా వుంటుందని, ఇది వేంపల్లి, చక్రాయ పేట, వేముల, వీరపునాయనిపల్లి, పెండ్లిమర్రి మండలాల కూడలి కేంద్రం అన్నారు. నిత్యము ప్రయాణీకులతో కిట కిటలాడుతుందన్నారు. గతంలో ఉన్న పాత బస్టాండును ప్రభుత్వం కూల్చి వేసి ధాని స్థానం లో రూ. 2.30 కోట్లతో కొత్త బస్టాండ్ ను నిర్మించింది అన్నారు. బస్టాండు నిర్మాణం పూర్తి అయి కూడా 5 నెలలు అయిందని కానీ ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం సమన్వయకర్త మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, పులివెందుల మండల శాఖ అధ్యక్షుడు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, చక్రయపేట మండల శాఖ అధ్యక్షుడు మూలం రెడ్డి రామాంజనేయులు రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నకేశవ, అమర్‌నాధ్ రెడ్డి, రవి, ఉత్తన్న, చందు, సాయి, వినయ్, రాజు, బద్రి, రమణ తదితరులు. పెద్ద ్నసఖ్యలో ప్రయాణీకులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సురేంద్ర

పీలేరు మార్చి 19 ప్రభాతవార్త :



జాతీయ చేనేత ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పీలేరుకు చెందిన పోలిశెట్టి సురేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ చేనేత ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డిబాబు నుంచి బుధవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా సురేంద్ర మీడియాతో మాట్లాడుతూ జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా చేనేత కార్మికుల పరిరక్షణకు, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని, తనకు ఈ గుర్తింపు రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ నేతలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## కిడ్నీ వ్యాధిలో ఏఎన్ఎం, కామ్రేడ్ జ్యోతి మృతి

పెండ్లిమర్రి, మార్చి 19, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచినూరు సెంటర్ ఏఎన్ఎంగా పనిచేస్తున్న కామ్రేడ్ జ్యోతి కిడ్నీ వ్యాధిలో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మీసేవ కేంద్రాల సర్వీసుల పునరుద్ధరణ పై హర్షం

బద్వేలు, మార్చి 19, ప్రభాతవార్త



గత వైసిపి హయాంలో మీసేవ కు ఉన్న పలు సర్వీసులను తొలగించి సచివాలయాలకు కేటాయించిన విషయం విధితమే .కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి తిరిగి పునరుద్ధరించడం పై పట్టణంలోని మీసేవ కేంద్రాల నిర్వహకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బద్వేలు లో మీ సేవ సంఘం వైస్ ప్రెసిడెంట్ తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ మీసేవ కేంద్రంలో సంబంధించి పలు సర్వీసులు తొలగించడం వలన ఆర్థికంగా తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని అయితే కుటుంబంలో తమకు తిరిగి సర్వీసులు పునరుద్ధరించడంపై చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ మేరకు లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బద్వేల్ దళిత ప్రజాసంఘాల నాయకులు ముళ్ళపాటి పిచ్చయ్య, బత్తలకూ రి కేశవయ్య తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, రవీంద్రారెడ్డి, కార్తీక్, గోపికృష్ణ, రామ బ్రహ్మచారి , నాగిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సిద్దవటం, మార్చి 19, ప్రభాతవార్త:

సిద్దవటం 30 పడకల ఆసుపత్రిని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులు(హెచ్‌డీఎస్) నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని సూపరింటెండెంట్ ప్రకాష్‌కు తెలిపారు. బుధవారం ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే అధ్యక్షతన హెచ్‌డీఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి పేద రోగులు వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకకు ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రస్తుతం రోగులకు అందించే భోజనం సరిగా లేదని ఫిర్యాదులు ఉన్నాయన్నారు. భోజనాలు పెట్టే కాంట్రాక్టర్‌కు 2 సంవత్సరాల కాంట్రాక్టు పదవీ కాలం ముగిసినందున కొత్తగా టెండర్లను పిలవాలని వైద్యాధికారికి సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులు దుర్వినియోగం చేయకుండా ఆసుపత్రి అబివృద్ధికి వినియోగించాలన్నారు. ఇకపై జరిగే సమావేశానికి సిబ్బంది కూడా ఉండేలా చూడాలన్నారు. ఒక చిన్న గదిలో సమావేశాన్ని ఏర్పాటు చేసింది కేవలం సంతకాల కోసమేనా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు ఆలం గోపాలస్వామి, వైసీపీ నాయకులు వాలీచాన్, కేవీ సుబ్బయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య నివారణకు కృషి



వేంపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నివారణకు కృషి చేస్తామని మాజీ ఎంపీటీసీ ఎస్.రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీలో తాగునీటి సమస్యపై ఆయన స్పందించి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సూచనల మేరకు తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో ఇష్టానుసారంగా పాపాఘ్ని నదిలో ఇసుక తవ్వకాలు జరిపారని, దీంతో నదిలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. ఈ సమస్యపై దృష్టి సారించి, సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని తమ పార్టీ ఇంచార్జి బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డక్కారమేష్, బుజ్జి, వెల్డింగ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ఒకరికి గాయాలు

దువ్వూరు, మార్చి 19, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరుకు సమీపంలో ఆంజనేయ దేవాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి..ఆళ్లగడ్డ మండలం పెద్దచింతకుంట గ్రామానికి చెందిన పుష్పరాజు ద్విచక్ర వాహణంపై ప్రొద్దుటూరుకు వెళుతుండగా దువ్వూరు నుండి చాగలమర్రి వైపు పోవు ట్యాంకర్ ఢీకొంది. దీంతో పుష్పరాజుకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



దువ్వూరు, మార్చి 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ కూలీల సంఖ్య మండలంలో తక్కువగా ఉందని కూలీల సంఖ్య పెంచేందుకు క్షేత్ర స్థాయి సిబ్బంది పనిచేయాలన్నారు. రైతులకు అవసరం అయినా పనులు చేసే విధంగా చూడాలన్నారు. వారం రోజుల్లో కేసీ కాలువలో నీటి ప్రవాహం తగ్గిపోతుందని అప్పుడు ఆయకట్టు పరిధిలో పనులు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఏవైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఈసి ప్రియాంక, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

దువ్వూరు, మార్చి 19, ప్రభాతవార్త:

మండలంలోని రైతులకు సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పరికరాలు మంజూరు అయ్యాయని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. పంటలకు పురుగు మందు పిచికారి చేసేందుకు గాను 5చేతి పంపులు జనరల్‌కు , ఎస్సీలకు 1 మంజూరైందని అన్నారు. దీనిపై సబ్సిడి 1000రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పవర్ స్ప్రేలు 13జనరల్, 3ఎస్సీ, 1ఎస్టీలకు మంజూరైందన్నారు. ట్రాక్టర్‌కు సంబంధించిన పరికరాలు జనరల్‌కు 16, ఎస్సీలకు 3, ఎస్టీలకు 1 మంజూరైందన్నారు. అలాగే రేడియేటర్లు 1జనరల్, 1ఎస్సీలకు మంజూరైందని పేర్కొన్నారు. వీటికి పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ముందుగా పూర్తి మొత్తాన్ని జమ చేస్తే తర్వాత సబ్సిడీ మొత్తాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారన్నారు. అవసరం అయిన రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## ఆన్ లైన్లో దరఖాస్తులు

చాపాడు, మార్చి 19,ప్రభాత వార్త:

మండల కేంద్రమైన చాపాడులోని కేజీబీవీలో 2025 26 విద్యా సంవత్సరానికి గానూ 6,11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8,9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాసతులు ఆన్లైన్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని ఆమె వివరించారు.

## విజయవంతం చేయండి

పీలేరు మార్చి 19 ప్రభాతవార్త :

తిరుపతిలో జరిగే మాలల మహాసభను ఆదివారం మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండే కాకుండా అన్నమయ్య జిల్లా నుండి ముఖ్యంగా పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలము నుండి మాలలు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు కృషి చేయాలన్నారు అదే విధంగా రిజర్వేషన్ల కారణంగా మాలలు అనేక రకాల రిజర్వేషన్లు కోల్పోతూ ఉద్యోగ భద్రత లేకుండా ఉద్యోగాలలో రాయితీలలో అన్యాయం జరుగుతుందన్నారు అదేవిధంగా ముఖ్యంగా కలికిరి మండలములో ఇప్పటికే కొంతమంది కుల వ్యవక్షత లో భాగంగా అధికారుల సైతం వివక్ష చూపుతున్నట్లు మాల మహానాడు కలికిరి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఎన్టి రమణ అధ్యక్షులు భాను ప్రకాష్ మాల మహానాడు కలికిరి మండల ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు సహదేవ మేస్త్రి రాము సర్పంచ్ రెడ్డి రాము గురు శ్రీనివాసులు రెడ్డయ్య ప్రతాప్ గంగాధర రమణ సహదేవ గుండ్లూరు ధనయ్య సందీపులు పాల్గొన్నారు.

## పి-4 సర్వే ముమ్మరం



కలికిరి, మార్చి 19, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు మండలంలో ఎంపీడీవో భానుమూర్తిరావు, తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పి-4 సర్వేని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పంచాయతీలలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పి-4 సర్వే చేస్తున్నారు. రాష్ట్రంలో చదువుతున్న యువతీ యువకులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడమే ద్యేయంగా పి-4 సర్వే చేస్తోంది. బుధవారం మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి పి-4 సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి-4 సర్వేకి ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని వీఆర్వో కోరారు.

## మంచినీటి కోసంనిరసన

సిద్దవటం, మార్చి 19, ప్రభాతవార్త:

రంజాన్ పవిత్ర మాసంలో నీటి ఇబ్బందులతో ముస్లిం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మండలంలోని మాధవరం-1 పంచాయతీ మహబూబ్‌నగర్ మసీదు వీధిలో గత 12 రోజుల నుంచి తాగు నీటికి కట కట నెలకొంది. మంచినీటి కోసం బుధవారం మాధవరం-1 పంచాయతీ మహబూబ్ నగర్ మసీదు వీధిలోని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. తమ వీధికి మంచినీరు రావడం లేదని మంచినీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలి

గాలివీడు, మార్చి 19(ప్రభాతవార్త):



రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వారి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి పూలికుంట సర్పంచ పార్థసారథిరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబులు కొనియాడారు. బుధవారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వారి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డిల పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో కేక్‌ను కట్ చేసి తెలుగు తమ్ముళ్లు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గాన్ని ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి రాంప్రసాద్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ ప్రజల హృదయాలలో సోదరులు ఇద్దరూ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.


### గ్రామ పంచాయతీ కార్యాలయము, పీలేరు

తేది: 19.03.2025

**వేలము ప్రకటన**

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా! 2025-26 సం॥నకు అనగా (ఏప్రిల్ 1 2025 నుండి మార్చి 31 2026 వరకు) పీలేరు గ్రామ పంచాయతీకి చెందిన 1). వారపు సంత 2). దినసరి కూరగాయల మార్కెట్టు 3). ప్రైవేటు బస్టాండు 4). జంతు వధశాలలకు రుసుము వసూలు చేసుకొనుటకు హక్కుల బహిరంగ వేలము తేది: 27-03-2025న గురువారం అనగా ఉ.11-00 గంటలకు పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయము నందు శ్రీ డివిజనల్ పంచాయతీ అధికారి, మదనపల్లి మరియు విస్తరణ అధికారి (పం. రా. & గ్రా. అ), పీలేరు మండలం వారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వారిచే నిర్వ హించ బడును. వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన విధంగా ధరావత్తు చెల్లించి వేలము నందు పాల్గొనవచ్చును.

| వరుస సంఖ్య | వనరుల వివరములు | చెల్లించవలసిన డిపాజిట్లు | సాల్వెన్సీ ధృవపత్రము | సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన డిపాజిట్లు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | వారపు సంత | 500000-00 | 500000-00 | 1000000-00 |
| 2 | దినసరి మార్కెట్టు (మంగళవారము మినహాయించి) | 100000-00 | 100000-00 | 200000-00 |
| 3 | ప్రైవేటు బస్టాండు | 100000-00 | 100000-00 | 200000-00 |
| 4 | జంతు వధశాల, మాంసపు అంగళ్లు | 50000-00 | 50000-00 | 100000-00 |

వేలపు షరతులు:
1. డిపాజిట్లు మొత్తమును డి.డి రూపంలో మాత్రమే స్వీకరించబడును.
2. వేలము నందు పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బాకీలు ఉండరాదు.
3. వేలము పాల్గొనువారు మైనరుగా వుండరాదు.
4. పాట పూర్తయిన వెంటనే సగభాగము చెల్లించవలెను. అట్లు తప్పినయెడల పాట ధరావత్తును దండగ క్రింద జమచేసి రెండవ హెచ్చు వేలము పాట దారునికి ఖాయ పరచబడును.
5. మిగిలిన మొత్తమును 24 గం॥లలోపు అనగా 28-03-2025న అనగా శుక్రవారం మధ్యాహ్నం 2-00 గం॥ల లోపల చెల్లించవలెను. అట్లు తప్పిన యెడల రెండవ హెచ్చు వేలము పాటదారునికి ఖాయపరచబడును. రెండవ హెచ్చు వేలము పాటదారుడు తాను పాడిన వేలము పాట మొత్తానికి సముఖత చూపనియెడల, అతని ధరావత్తు కూడా దండగ క్రింద జమచేయబడును.
6. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేలంపాట మొత్తమునకు అదనంగా 3% స్టాంపు డ్యూటీ చెల్లించి, అగ్రిమెంటు చేసి, సుంకము వసూలు చేయువారి పేర్లను మరియు వ్రాత పూర్వకమైన అనుమతి పొంది, అగ్రిమెంటు చేసిన పిదపనే ఫీజులు వసూలు చేసుకొను హక్కులు సంక్రమించును.
7. వేలము దారుడు పాడిన పాట అప్ సెట్ ప్రైజుకు పైబడియుండవలెను. అట్లు తక్కువ వున్న యెడల వేలము రద్దు పరుచుటకు వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.
8. ఎటువంటి కారణము తెలుపకనే సదరు వేలము రద్దు పరుచుటకు వాయిదా వేయుటకు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

గమనిక: 1.డిపాజిట్లును పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ పీలేరు వారి పేరున డి.డి మాత్రమే స్వీకరించబడును. నగదు స్వీకరింపబడదు.

వై. గురు మోహన్, బి.టెక్., యల్.యల్.బి.,
పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-1)
గ్రామ పంచాయతీ, పీలేరు.
సెల్: 9966044566.

డా. షేక్. హబీబ్ బాషా
సర్పంచ్,
గ్రామ పంచాయతీ, పీలేరు.
సెల్: 9885742148

### గ్రామ పంచాయతీ కార్యాలయము, పీలేరు

తేది: 19.03.2025

**వేలము ప్రకటన**

పీలేరు గ్రామ పంచాయతీకి సంబంధించిన షాపింగ్ గదులు తేది: 01-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా 1 సంవత్సర కాలమునకు నెలసరి బాడుగ పద్ధతి పై గుత్త హక్కును కేటాయించుటకు తేది.27-03-2025న అనగా గురువారం సా. 03.00గంటలకు పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి, గాని లేక వారి అనుమతి ఉత్తర్వులు పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

| వ.నెం. | ప్రదేశము | గది నెం. | గది కేటాయింపు కేటగిరి | డిపాజిట్లు డి.డి.రూపమున మాత్రమే | హాజరు పరచవలసిన సాల్వెన్సీ ధృవ పత్రము | కాలపరమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | వారపు సంత రోడ్డు | 1 | జనరల్ | 30000/- | 100000/- | 01.04.2025 నుండి 31.03.2026 |
| | | 2 | జనరల్ | 30000/- | 100000/- | " |
| | | 3 | జనరల్ | 30000/- | 100000/- | " |
| | | 4 | జనరల్ | 30000/- | 100000/- | " |
| | | 5 | జనరల్ | 30000/- | 100000/- | " |
| | | 6 | నాయీబ్రాహ్మణ | 30000/- | 100000/- | " |
| | | 7 | జనరల్ | 300000/- | 300000/- | " |
| | | 8 | జనరల్ | 300000/- | 300000/- | " |
| | | 9 | జనరల్ | 75000/- | 100000/- | " |
| | | 10 | నాయీ బ్రాహ్మణ | 75000/- | 100000/- | " |
| | | 11 | యస్.సి/యస్.టి | 50000/- | 100000/- | " |
| | | 12 | జనరల్ | 50000/- | 100000/- | " |
| | | 13 | జనరల్ | 50000/- | 100000/- | " |
| | | 14 | జనరల్ | 50000/- | 100000/- | " |
| 2 | గ్రామ పంచాయతీ కార్యాలయము ముందర | 15 | నాయీ బ్రాహ్మణ | 75000/- | 100000/- | " |
| 3 | గ్రామ పంచాయతీ కార్యాలయము ముందర | 16 | యస్.సి/యస్.టి | 75000/- | 100000/- | " |
| 4 | దినసరి కూరగాయల మార్కెట్ | 17 | జనరల్ | 15000/- | 50000/- | " |
| | | 18 | జనరల్ | 15000/- | 50000/- | " |
| | | 19 | జనరల్ | 15000/- | 50000/- | " |
| 5 | వారపు సంత రోడ్డు | 20 | జనరల్ | 10000/- | 50000/- | " |
| | | 21 | జనరల్ | 25000/- | 100000/- | " |
| | | 22 | జనరల్ | 25000/- | 100000/- | " |
| | | 23 | జనరల్ | 25000/- | 100000/- | " |
| | | 24 | జనరల్ | 25000/- | 100000/- | " |
| | | 25 | జనరల్ | 15000/- | 50000/- | " |
| | | 26 | జనరల్ | 15000/- | 50000/- | " |
| | | 27 | యస్.సి/యస్.టి | 15000/- | 50000/- | " |
| 6 | గ్రామ పంచాయతీ కార్యాలయము ముందర | 28 | జనరల్ | 10000/- | 50000/- | " |
| 7 | దినసరి కూరగాయల మార్కెట్ | 29 | పి.హెచ్.సి. | 10000/- | 50000/- | " |
| 8 | వారపు సంత రోడ్డు | 30 | బి.సి. | 10000/- | 50000/- | " |

షరతులు :
1. వేలములో పాల్గొను వారు పంచాయతీకి పన్నులు, లీజు / బాడుగ మొత్తములు బకాయిలు ఉండరాదు.
2. బహిరంగ వేలము అయిన వెంటనే మొదటి మరియు రెండవ పాట దారుల డిపాజిట్లును మినహాయించుకొని తక్కిన డిపాజిట్లు వాపసు చేయబడును.
3. షె.కు / షె.తె./వె.త తరగతుల వారు కుల ధృవీకరణ పత్రములతో హాజరు కావలెను.
4.వేలమును నెలసరి బాడుగ మాత్రమే పాట పాడవలెను.
5.ప్రభుత్వ నిషేధిత వ్యాపారములు సదరు రూములలో నిర్వహించుట నిషేధించబడినది.
6.ప్రతి నెల బాడుగ ను జి.యస్.టి.తో కలిపి చెల్లించ వలెయును.
7.ప్రతి నెల 10 వ తేది లోపల నెల బాడుగ చెల్లించని యెడల 18% చక్రవడ్డీతో కలిపి వసూలు చేయబడును.
8.ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలలో తెలిసుకొనవచ్చును
9. వేలము రద్దు పరుచుటకు మరొక తేదికి వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

వై. గురు మోహన్, బి.టెక్., యల్.యల్.బి.,
పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-1)
గ్రామ పంచాయతీ, పీలేరు.
సెల్: 9966044566.

డా. షేక్. హబీబ్ బాషా
సర్పంచ్,
గ్రామ పంచాయతీ, పీలేరు.
సెల్: 9885742148

## కుల వృత్తి పనిముట్లపై అవగాహన



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కలకడ మార్చి 19 ప్రభాతవార్త**

కులవృత్తి పనిముట్లపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయం నందు బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. కులవృత్తి ఆధారంగా వారు చేసే కుల వృత్తి ఆధారంగా కావాల్సిన పనిముట్లు వివరాలను పూర్తిస్థాయిలో అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు వారికి కావలసిన పనిముట్లను కుల వృత్తి ప్రకారం ప్రభుత్వ రుణాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న కుల వృత్తి ప్రకారం పనిముట్ల వివరాలు తెలియజేయడం జరిగిందని, దాని మీద ప్రభుత్వానికి నివేదికలు పంపించి సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు భాగస్వాములు అవ్వాలి



ప్రజలకు అవగాహన చేస్తున్న దృశ్యం

**కలకడ మార్చి 19 ప్రభాతవార్త :**

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మల్లికార్జున తెలిపారు. బుధవారం కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా క్షయవ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంకాలం జ్వరం రావటం, వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల్ల పరీక్ష చేయించు కోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగికి ప్రభుత్వం తరపున ప్రతి నెల వెయ్యి రూపాయలు ఆరు నెలల పాటు రోగి యొక్క బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అంతే కాకుండా వ్యాధి నిర్ధారణ అయిన రోగికి యొక్క ఇంట్లో వారికి టీబీ జబ్బు రాకుండా ముందస్తు పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్, టీబీ యూనిట్ పర్యవేక్షకులు పవన్ కుమార్, హెల్త్ ఎడుకేటర్ రాజమ్మ, పర్యవేక్షకురాలు రామకృష్ణమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ హాజీరబీ, మరియు ఇతర సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**వాల్మీకిపురం మార్చి 19 ప్రభాతవార్త :**



విత్తనాలు పంపిణీ

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాయితీ పసుగ్రాస విత్తనాలను పాడిరైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశు వైద్యాధికారి చరిత అన్నారు. వేసవి కాలం దృష్ట్యా పశుగ్రాసం కొరతను అధికమించే క్రమంలో బుధవారం మండలంలోని జర్రావారిపల్లెలో పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పశుగ్రాస విత్తనాలను ఆమె పంపిణీ చేశారు రైతులను ఉద్దేశించి చరిత మాట్లాడుతూ 5 కేజీల పశుగ్రాస (మొక్కజొన్న విత్తనాలు) 75 శాతం రాయితీతో బ్యాగు ధర రూ.85కు అందిస్తున్నామని, ఒక్కో రైతుకు గరిష్ఠంగా 4 బ్యాగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ అవకాశాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రస్తుతం జర్రావారిపల్లె, సారికేవుపల్లెలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ విషయాన్ని గుర్తించుకుని విత్తనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్రావారిపల్లె సర్పంచి మునిభాస్కర్, సిబ్బంది వరప్రసాద్, పాడిరైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**పీలేరు మార్చి 19 ప్రభాతవార్త :**



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శ్రీనాథ్ రెడ్డి

పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం పీలేరు ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకటో వార్డు నందు బీరువా ఫ్యాక్టరీ దగ్గర నూతన సీసీ రోడ్డు పనులకు పూజా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం నగేష్, తుపాకులహరి, మునిరాజు, విజయ్ కుమార్, జనార్ధన, తుపాకుల నాగరాజు, కుమార్, మరియు మైనార్టీ నాయకులు అనీఫ్, హబీబ్ ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టు దిట్టంగా 10వ తరగతి పరీక్షలు

**సుండుపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రెండవ రోజు రెండు సెంటర్లలో ప్రశాంతంగా జరిగాయి. సుండుపల్లి పరీక్షా కేంద్రంలో ఒకరు జీకే రాచపల్లి పరీక్ష కేంద్రంలో ఒకరు పరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. జీకే రాచపల్లి జడ్పీ హైస్కూల్లో 260 మందికి గాను ఒకరు గైరహాజరై 259 మంది పరీక్షలు రాశారని సుండుపల్లి జడ్పీ హైస్కూల్లో 250మందికి గాను ఒకరు గైర్హాజరై 249 మంది పరీక్షలు రాశారని అధికారులు తెలియజేశారు. స్క్వాడ్ అధికారుల తనిఖీలతో కట్టుదిట్టంగా పరీక్షలు జరిగినట్లు తెలిపారు. సుండుపల్లి చీఫ్‌గా జయన్న జీకే రాచపల్లి చీఫ్‌గా ఓబులేసులు డిపార్ట్మెంట్ అధికారులుగా విజయకుమార్ నాయక్ సత్య కుమారులు పకడ్బందీగా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.

## వైసీపీ నుండి టిడిపి లోకి చేరికలు

**పులివెందుల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :**

పులివెందుల మున్సిపాలిటీలోని రాజారెడ్డి కాలనీకి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) సమక్షంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ కూటమితోనే భవిష్యత్ సాధ్యమని పార్టీలో చేరిన వారు తెలిపారు. పార్టీలో చేరికల అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాన్ని, సమస్య లను పరిష్కరిస్తామని, ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని, పార్టీ లో చేరిన వారికి హామీ ఇచ్చారు.



## ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ

**ప్రొద్దుటూరు, మార్చి 19, ప్రభాతవార్త**



బుధవారం స్థానిక గోకుల్ నగర్ ఒకటో వీధి రెండోవ వీధిలో మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ ఎవరు కూడా దాహంతో ఉండకూడదని నీళ్ల ఎవరికైనా అందుబాటులో లేకపోతే మమ్మల్ని సంప్రదిస్తే వాళ్లకు మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు షరీఫ్ (టైర్లు), మధు చిరు రాయల్, సాగర్, చిన్న, బాబురావు, రాము, చంద్రధర్, రాజు, రఘు, కేశవ, ఢిల్లీ రవి తదితరులు పాల్గొన్నారు.

## బూడిద వలన దెబ్బతింటున్న పంటలు



**ముద్దనూరు, మార్చి 19, ప్రభాతవార్త:**

మండలంలోని కోసినేపల్లి గ్రామానికి చెందిన రైతులు థర్మల్ విద్యుత్ కర్మగారం నుంచి వెలువడే బూడిద వలన కర్మాగారం నుంచి సుమారు 15 కిలోమీటర్ల వరకు చుట్టుపక్కల పంట పొలాలపై బూడిదపడి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశామని, రాయలసీమ థర్మల్ విద్యుత్ ఉపకేంద్రం ఈసీ గౌరీపతికి బుధవారం వారి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ బూడిద పంట పొలాలపై పడడం వలన చుట్టుపక్కల పండ్ల మొక్కలు వివిధ రకాల కూరగాయలు నాణ్యత లేకుండా ఉండడం వలన వాటిని విక్రయించ లేకుండాఉన్నామని, అదేవిధంగా పశుగ్రాశము, త్రాగునీరు కూడా కలుషితమవుతున్నాయని గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఈ సమస్య ఉందని పూర్తిస్థాయి పరిష్కారం ఆలోచించి పంట పొలాలను రక్షించాలని గ్రామ రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, వాసుదేవరెడ్డి, రవి కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఉచిత శిక్షణ

**మైదుకూరు, మార్చి 19, ప్రభాత వార్త:**

పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం పాలిసెట్ 2024 పరీక్షను ఏప్రిల్ 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి నిర్వహిస్తుంది. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులను ప్రభుత్వ పాలిటెక్నిక్, మైదుకూరు యందు ఏప్రిల్ 1వ తేదీ మొదలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి. సుబ్బారావు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాలలో ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలిసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. విద్యార్థులు తమ పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, తమ మొబైల్ ఫోన్ తో పాటు ఓసి, బిసి అభ్యర్థులు రూ. 400/ మరియు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 100/ రుసుముతో సమీపంలోని పాలిటెక్నిక్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. తదుపరి వివరాలకు జనరల్ సెక్షన్ విభాగాధిపతి డాక్టర్ జి. హెన్రీ థామస్‌ని 8985257287 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## రాయచోటిలో పోలీసుల్ల కవాతు


**రాయచోటి మార్చి 19 ప్రభాతవార్త**



పట్టణంలో మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాయచోటి అర్బన్ సీఐ వెంకట చలపతి ఆధ్వర్యంలో పోలీసులు పట్టణ పురవీధులలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ బృందం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పోలీస్ కవాతు నిర్వహించి ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. పట్టణంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నడుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ జహీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర వనిత సునీత విలియమ్స్

**కడప కార్పొరేషన్ మార్చి 19 ప్రభాతవార్త:**



ఎనిమిది రోజుల మిషన్ కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లి వ్యోమనౌకలో సాంకేతిక సమస్యల కారణంగా 286 రోజులపాటు (9 నెలలు) అక్కడే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ భూమి మీదికి సురక్షితంగా తిరిగి రావడం శుభ పరిణామమని జనసేన నాయకులు జీవీ.రమణ అన్నారు. బుధవారం కడప జనసేన కార్యాలయంలో విలేకరులతో జివి.రమణ, సాయి లు మాట్లాడుతూ వ్యోమగామి సునీత విలియమ్స్ మరో ఇద్దరు దాదాపు తొమ్మిది నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భార రహిత స్థితిలో ఉన్న నేపథ్యంలో భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ భూ మి మీదికి తిరిగి రావడం సంతోషంగా ఉందన్నారు. ఒక మహిళ ధైర్యంగా తొమ్మిది నెలలపాటు ఉండగలిగిందన్నారు. వినాయకుని ప్రతిమను సునీత విలియమ్స్ తీసుకెళ్లిందని చెప్పారు. అలాగే భగవద్గీతను కూడా చదివిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాయి గజ్జల, మాలె శివ త

## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**కలికిరి, మార్చి 19, ప్రభాతవార్త:**

తిరుపతిలో ఈనెల 23వ తేదీన మాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాలల సింహగర్జన పోస్టరును బుధవారం మర్రికుంటపల్లె పంచాయతీలో రాష్ట్ర మాల మహానాడు యూనియన్ నాయకులు ఎస్‌టీడీ హరి, నాయకులు ఎన్.టి.రమణ, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పలువురు నాయకులు పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్‌టీడీ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహ గర్జన చేపట్టడం జరుగుతోందని ప్రతి ఒక్కరూ సింహ గర్జన కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆదివారం ఉదయమే తిరుపతికి రావాలని నాయకులు హరి పిలుపునిచ్చారు.



## సచివాలయాలకు బయోమెట్రిక్ స్కానర్ల పంపిణీ

**తంబళ్లపల్లె మార్చి 19 ప్రభాతవార్త ః**



స్కానర్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో.

మండలంలోని 12 సచివాలయాలకు బుధవారం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి బయోమెట్రిక్ స్కానర్లు పంపిణీ చేశారు. గతంలో బయోమెట్రిక్ స్కానర్లు సక్రమంగా పనిచేయక సచివాలయాల పరిధిలోని మారుమూల గ్రామాలలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సజావుగా జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతనంగా ప్రభుత్వం పంపిణీ చేసిన బయోమెట్రిక్ స్కానర్లను ఉదయం సంబంధిత సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, టైపిస్ట్ సురేంద్ర, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులు నిష్పక్షపాతంగా నిర్వహించండి



**ముద్దనూరు, మార్చి19, ప్రభాతవార్త:**

పట్టణంలోని జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బుధవారం ఇంజనీరింగ్ గురు ప్రసాద్ సూపర్వైజర్ సునీల్ కొలతలు వేస్తుండగా మాజీ మండలాధ్యక్షుడు కుడుముల ముని రాజారెడ్డి వారితో మాట్లాడుతూ ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలి నుంచి శివాలయం వరకు 8కోట్ల రూపాయలతో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ అభివృద్ధి పనులలోఎటువంటి అవినీతి జరగకుండా కొలతల విషయంలోను నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారికి సూచించారు. అభివృద్ధికి ఎప్పుడూ తాను ముందు ఉంటానని అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా రోడ్డు విస్తరణ పనులు చేయాలని తెలిపారు.

## చలి వేంద్రం ప్రారంభించిన సర్పంచ్ చంద్రమ్మ


**లక్కిరెడ్డిపల్లి: మార్చి 19 ప్రభాతవార్త**




మండలంలోని మద్దిరేవు గ్రామ సర్పంచ్ చంద్రమ్మ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమ్మ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలం కావడంతో వడదెబ్బ తగిలేవకాశం ఉన్నదని మజ్జిగ, త్రాగునీరు అవసర నిమిత్తం ప్రజలు తాగాలని, వేసవి ముగిసేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లావణ్య నందిని విజయ్ కుమారి సెక్రటరీలు వేణు గోపాల్, శిరిబాబు, అడ్వకేట్ వంశీకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొననున్నారు.

## పారుతున్న మురుగునీరు

**తొండూరు మార్చి 19 (ప్రభాతవార్త):**



స్థానిక తొండూరు మండలంలోని కోరవానిపల్లె గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన సైడ్ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి ఆ నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది పాదచారులు ప్రతినిత్యం ఆ దారి నా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని తెలియజేస్తున్నారు. స్కూలుకు వెళ్లే పిల్లలు కూడా ఆ రోడ్డును దాటుకొని వెళ్తున్నారని మురికి నీరు ద్వారా వ్యాధులు ప్రబలుతాయిని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు శుభ్రం చేయవలసిందిగా కోరుచున్నారు.

## ఆదరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**రామసముద్రం మార్చి 19 ప్రభాతవార్త**

వెనుకబడిన కులాలకు చెందిన చేతివృత్తుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ పథకం కింద ఆర్థిక సాయం పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ భానుప్రసాద్ కోరారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల పరిధిలోని బీసీ కుల సంఘ నాయకులతో సమావేశం నిర్వంచారు. ఈ సమావేశానికి నాయి బ్రాహ్మణ మేదర, కుమ్మరి, కంసాలి, రజక, పాల వ్యాపారస్తులు వడ్రంగి, శిల్పులు, చేపలు పట్టే వృత్తి, కల్లు గీత, చేనేత, కార్పెంటర్ తదితర వృత్తులకు సంబంధించిన వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భానుప్రసాద్ మాట్లాడుతూ చేతివృత్తుల ద్వారా జీవనోపాధి సాగిస్తున్న వారికి ఆయా వృత్తులకు సంబంధించిన పనిముట్లు, యంత్రాలు ప్రభుత్వం రాయితీపై అందించనున్నదని, ఇందుకుగాను ఆయా గ్రామ సచివాలయాలలో గురువారం సాయంత్రంలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్ మండల టిడిపి అధ్యక్షుడు విజయ కుమార్ గౌడ్, గౌస్‌బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


## రైతన్నలను పట్టించుకోని టిడిపి ప్రభుత్వం

**కడప కార్పొరేషన్ మార్చి 19 ప్రభాతవార్త:**

అసలే వేసవి కాలం. దానికి తోడు వర్షాలు కురువలేదు. వేసిన పంటలు ఎండిపోయి. అరకొరుగా పండిన పంట చేతికి వచ్చింది.. కానీ గిట్టుబాటు ధర కల్పించడంలో బాబు ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వైకాపా కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బుధవారం కడప వైకాపా కార్యంలో విలేకరులతో మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, కరువు ఇద్దరూ కవల పిల్లలని, గత నాలుగు దపాల బాబు హయాంలో ఇదే జరుగుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాలో కరువు తాండవిస్తుందని రైతన్న హృదయాలు గోషిస్తున్నాయని బాధను వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20వేలు రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మద్దతు ధర లేదని, విత్తనాల సరఫరా లేదని, పంట ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా రైతులను గాలికి వదిలేశారని మండిపడ్డారు. శనగ పంట దిగుబడి సగమే వచ్చిందని దానికీ మద్దతు ధర లేదన్నారు. మామిడి పూత రాలిపోతుందని రైతులను ఆదుకోవాలని కోరారు. బడ్జెట్ లో రైతులకు కేటాయింపులే అరకొర అయితే ..ఖర్చు చేసేది ఎంతో కూడా అర్థం కావడం లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పి వైస్ చేర్మెన్ బాలయ్య, వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నాగేంద్రా రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఇలియాస్, గుంటి నాగేంద్రా, మునిశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## పకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యం



**చిన్నమండెం మార్చి 19 ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి బుధవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ని ఏర్పాటు చేయడం జరుగుతోందని మార్కెటింగ్ మాస్టర్ ట్రైన పద్మావతి వాల్యూ చైన్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో యస్‌టూయస్ రైతులు పండించిన ఉత్పత్తులను ఆరోగ్యకరమైన తాజా కూరగాయలు ఆకుకూరలు, ధాన్యంపరమైనటువంటి ఉత్పత్తులు పొడులు నాణ్యంగా మంచి ప్యాకింగ్ చేసి వినియోగదారులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులని అందించాలని ఒక లక్ష్యంతో ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మండలంలో ఇదే విధంగా మూడు స్టాల్స్‌ని వారంలో మూడుసార్లు సోమవారం, బుధవారం, బేస్తవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ని ఏర్పాటు చేస్తూ పౌష్టికఆహార ఉత్పత్తులను అందించే కార్యక్రమం డిపిఎం ప్రవీణ్ కుమార్ యంటి యల్ చందురెడి ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలియజేశారు కార్యక్రమంలో యన్ ఏఫ్ ఇంటర్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కులవృత్తుల వారికి పనిముట్లు పంపిణీ

**మైదుకూరు, మార్చి 19, ప్రభాతవార్త:**

ఆదరణ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం కులవృత్తుల వారికి పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో కె వి శ్రీధర్ నాయుడు తెలిపారు. మైదుకూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి కూటమి ప్రభుత్వం కులవృత్తుల వారికి పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి అన్ని గ్రామాలలో ఉన్న కుల వృత్తుల వారు గ్రామ సచివాలయాల్లో వెళ్లి వెల్ఫేర్ అసిస్టెంట్లను సంప్రదించి ఆదరణ పథకం ద్వారా అందిస్తున్న కులవృత్తుల పని ముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వడదెబ్బ బారిన పడకండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**పుల్లంపేట: మార్చి 19( ప్రభాతవార్త)**

వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పుల్లంపేట ప్రభుత్వ డాక్టర్ మనోజ్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం పుల్లంపేట మండలం, దండ్లోపల్లి గ్రామంలో 104 వాహనంలోవైద్య సేవలు అందించే క్రమంలో భాగంగా ఆయన ప్రజలకు. పలు సలహాలు సూచించారు. ఎండ వేడిమికి తట్టుకోలేక కొంతమందిలో తీవ్రమైన నీరసం నిస్సత్వ నిస్సానా ఉంటుంది అని అన్నారు. చుట్టుపక్కల వేడిగాలిని శరీరం తట్టుకోలేకపోతుందని, దానినిచల్లబరుచుకోలేక పోతుందన్నారు. ఇది ఒక హెచ్చరికని, విపరీతంగా చెమట పడుతుందని శ్వాస ఎక్కువగా తీసుకోవలసిన వస్తుందని చెమట పట్టడం వల్ల శరీరంలో లవణాలు కూడా బయటకు వెళ్లిపోతాయని నాడి వేగం కూడా తగ్గుతుంది కాబట్టి ఇదే పరిస్థితి ఎక్కువసేపు కొనసాగితే వడదెబ్బకు దారి తీస్తుందని ఆయన వివరించారు. ఈ విధంగా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండలో ఎక్కువగా తిరగరాదని అవసరమై వెళ్లవలసి వస్తే తలకు గొడుగు లేదా టోపీ వాడాలి అని ఆయన తెలిపారు. తగినన్ని నీళ్లు తాగాలని వేసవికాలంలో లూజుగా ఉన్న నూలు దుస్తులను ధరించాలని, కారం మసాలాలు పదార్థాలను తినడం తగ్గించాలని ఆయన అన్నారు. నివారించడా నికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలని ఆయన వివరించారు. వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా ఆయన తెలియజెప్పారు. రోగిని నీడకుచేర్చి దుస్తులను వదులుగా చేసి తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలని, రోగికి తగినంత గాలి ఆడేటట్లు చేయాలని రోగి చుట్టూ జనాలు గుమికూడా రాదని త్వరగా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

## ఆదరణ పథకంపై అవగాహన పొందండి



ఆదరణ పథకంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి

**తంబళ్లపల్లె మార్చి 19 ప్రభాతవార్త ః**

మండలంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన చేతివృత్తుల వారు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆదరణ పథకంపై అవగాహన పొందాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో చేతివృత్తుల వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేతి వృత్తుల వారు ఆదరణ పథకం కోసం ఆధునిక పనిముట్లు, యంత్రాలతో తమ వ్యాపార రంగంలో అభివృద్ధి వైపు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా చేతివృత్తులకు సంబంధించి పలు రకాల ఆధునిక వస్తు సామాగ్రి వివరాలను వారికి వివరించారు. మండలంలోని చేతివృత్తుల వారు ఈ ఆదరణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మ్యూజికల్ శివ, రజక, వడ్డెర, నాయి బ్రాహ్మణ, బెస్త, కుమ్మర సంఘాలకు చెందిన మండల నాయకులు రెడ్డప్ప, రమేష్ బాబు, పైసా రెడ్డప్ప, శంకర, నాగరాజు, బాలకృష్ణ, శ్రీనివాసులు, రామాంజులు, సుబ్రహ్మణ్యం, చేతివృత్తుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పనిముట్ల పంపిణీకి జాబితా ఇవ్వండి : ఎంపీడీవో

**పెనగలూరు, మార్చి 19, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టు ఆదరణ మూడో విడతకు సంబంధించిన పనిముట్ల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలని ఎంపీడీవో విజయరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని 16 గ్రామపంచాయతీలకు సంబంధించి వివిధ కుల సంఘాల నాయకులు మరియు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మండలంలోని అన్ని కుల సంఘ నాయకులతో చర్చించారు వారికి అవసరమగు పనిముట్ల జాబితాను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ పనిముట్ల జాబితా కు సంబంధించిన వివరాలను వాళ్లకు వెల్లడి చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ వర్గానికి ఏ కులానికి ఏ ఏ పనిముట్ల అవసరమో వాటి జాబితాను ఇవ్వాల్సిందిగా వారిని కోరారు. అలాగే వారి సూచనలను స్వీకరించి ఏపే సామాజిక వర్గాలకు ఎలాంటి పరికరాలు కావాలి అని వాళ్ల నుంచి సూచనలు తీసుకోవాలని తెలిపారు.



# అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న..

లక్కిరెడ్డిపల్లె; మార్చి 19, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని లక్కిరెడ్డిపల్లి తెదేపా యువ నాయకులు యనమల మదన మోహన్ పేర్కొన్నారు బుధవారం లక్కిరెడ్డిపల్లి తెదేపా కార్యాలయం వద్ద రాష్ట్ర రోడ్డు రావాణ యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రామ ప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాదు రెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి మండల యువజన నాయకుడు యనమల మధన్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా 100 కిలో కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, మండిపల్లె అభిమానులు, కార్యకర్తలు పండుగలాగా సంబరాలు చేసుకున్నార అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ లు 200 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాలు కాపాడిన వారం అవు తామన్నారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి డిసిహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్ రాయచోటి డాక్టర్లు లక్ష్మీ ప్రసాద్, మహేశ్వర రాజు,లక్కి రెడ్డి పల్లి డాక్టర్లు నిలోఫర్ బేగం,జీవన్ రెడ్డి, కిరణకుమార్, సిద్దయ్యలతో పాటు 20 ట్యాటెక్నిషన్ ఏఎన్ ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన కర్తలు అన్నంపల్లె రామ్ ప్రసాదు రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, అర్చన మధన్మోహన్ రెడ్డి డాక్టర్ షఫీనాయక్, షేక్ ఆరీపుల్లా, చెన్న క్రిష్ణారెడ్డి మరి కొంతమంది యువకులు పాల్గొని రక్తదాన శిఖిరాన్ని విజయవంతం చేశారు రక్తదాన శిబిరంతో పాల్గొన్న వారికి పానియాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, ఎర్రగుడి చంద్రశేఖర్రెడ్డి, చంద్రమోళి రాయల్, పాపయ్య తెదేపా మైనార్టీ యువ నాయకులు షేక్ అరిఫుల్ల ,ముక్తార్ అహ్మద్, టిడిపి ప్రచార కార్యదర్శి శంకారపు జయరాం, మసూద్, భాస్కర్ రెడ్డి, సిద్ధక వెంకటరామిరెడ్డి, కె వెంకటరమరాజు గాలివేటి సురేంద్ర రెడ్డి,దేవ రెడ్డి, సుదీర్, గుట్ట మీద మోహన్ రెడ్డి, సోమల ఆంజనేయులు, మూగి వెంకటరమణ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్త వహించాలి

వాల్మీకిపురం మార్చి 19 ప్రభాతవార్త :

మండుటెండలు, ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి, ఈ పరిస్థితులలో గ్రామస్థులంతా అప్రమత్తంగా ఉంటూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని మండల వైద్యాధికారి సన అన్నారు. అన్నారు. బుధవారం మండలంలోని చింపతర్తి పంచాయతీ బోయపల్లెలో చింతపర్తి పీహెచ్సీ ఆధ్వర్యంలో 104 సేవలతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్ రఫీ ఏర్పాటు చేసిన గ్రామస్థుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి, వేసవి కాలంలో మంచి నీళ్ల ఎక్కువగా తీసుకోవాలని, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రెడ్డెమ్మ, అరుణ, నాగరత్న, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

## దేవాలయాల్లో విఐపి దర్శనాల ప్రవేశాన్ని నిషేధించలేము

### - సుప్రీం కోర్టు స్పష్టీకరణ

బద్వేలు లీగల్, మార్చి 19 ప్రభాతవార్త :

మన దేశంలో ఉన్న దేవాలయాల్లో విఐపి దర్శనాలు సర్వ సాధారణ విషయమే. అయితే ఈ దర్శనాలను ఆపాలని దాఖలైన పిర్యాదుకు సంబంధించి ఏ లాంటి ఆదేశాలను జారీ చేయడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటీషన్లో విఐపి దర్శనానికి అదనపు రుసుములు వసూలు చేయడము, దేవాలయాల్లో ఒక నిర్దిష్ట తరగతి ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వడము, వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఇటీవల దాఖలు కాగా దానిపై దేశ సర్వోన్నత న్యాయస్థానం పరిగణన లోనికి తీసుకోవడానికి నిరాకరించి ఈ అంశంపై సమాజం ఆలయ నిర్వహణ నిర్ణయం తీసుకోవలసి వుంటుందని దేశ అత్యున్నత న్యాయాధికారితో కూడిన ధర్మాసనం పేర్కొనింది. ఈ విషయంలో న్యాయస్థానం ఎటువంటి దిశా నిర్దేశం చేయబోదని కూడా స్పష్టం చేసింది. పిటీషన్లో లేవనెత్తిన అంశంతో ఏకీభవించినప్పటికీ న్యాయస్థానం ఈ విషయంలో స్వతహాగా ఏదైనా ఉత్తర్వు లేదా మార్గదర్శకాలను జారీ చేయడం సముచితం కాదని న్యాయస్థానం సుస్పష్టం చేసింది. ఆకాశ్ వశిష్ట అనే న్యాయవాది ఈ పిటీషన్ను దాఖలు చేస్తూ దేవాలయాల్లోని విఐపి దర్శన వ్యవస్థ మొత్తం ఏకపక్షంగా వుందని పిటీషన్దారుడు పేర్కొన్నారు. అలాగే బృంధావనంలోని శ్రీ రాధా మదన్ మోహన్ ఆలయానికి చెందిన విజయ్ కిషోర్ గో స్వామి దాఖలు చేసిన ఇదే అంశంపై పిటీషన్ కూడా కోర్టు విచారిస్తోంది. దేవాలయాల్లో విఐపి సంస్కృతి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-14, 21 ల్లో పొందుపరచబడిన సమానత్వపు హక్కును ఉల్లంఘించడమేనని ఆ పిటీషన్లో పేర్కొన్నారు. ఎందుకంటే ఇది ఆర్థికంగా అలా చేయలేని భక్తుల పట్ల వివక్షత చూపుతుంది. ముఖ్యంగా పేద మహిళలు, వికలాంగులు, వృద్ధులు దీంతో బాధపడుతున్నారని తెలిపాడు.

## వెంకటరమణ స్వామికి పూలంగి సేవ

రామసముద్రం మార్చి 19 ప్రభాతవార్త



రామసముద్రం మండలం, చెంబకూరు శ్రీ గట్టు వెంకటరమణ స్వామి తిరుణాలలో భాగంగా బుధవారం స్వామి వారికి పూలంగిసేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, కార్యనిర్వాహకులు స్వామివారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి పురవీధులలో ఊరేగించారు. పురవీధుల్లో ఊరేగుతున్న స్వామివారికి మహిళ లు మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.ఆలయ అర్చకులు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నాయి బ్రాహ్మణులు జరిపించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో అర్చకులు, కార్యనిర్వాహకులు, కర్ణాటక, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైదుకూరులో భీమేశ్వర స్వామి భూములు సర్వే

మైదుకూరు, మార్చి 19, ప్రభాతవార్త:



శ్రీ పార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములను బుధవారం అధికారులు సర్వే చేసి కొలతలు వేశారు. ఆలయానికి చెందిన భూముల్లో కొందరు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఫిర్యాదులు వెళ్లడంతో ఆలయ భూములను గుర్తించేందుకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ సర్వేకు చర్యలు చేపట్టారు. పట్టణంలోని భీమేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములు సర్వే నెంబర్లు 1052 ఏ లో 1.98 ఎకరాలు 1052 బిలో 1.83 ఎకరాలు 1052 సీలో 0.65 ఎకరాలు 1845లో 10.20 ఎకరాలు 1031లో 6.22 ఎకరాలు 1054 లో 1.56 ఎకరాలు 1054 బిలో 1.34 ఎకరాలు 1087 ఏ లో 2.10 ఎకరాలు ఉన్నట్లు రికార్డుల్లో పొందుపరిచారు. ఈ భూములను కొలతలు వేసేందుకు దేవాదాయశాఖ మండల సర్వేయర్లు సచివాలయం సర్వేలతో సహా దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి బైపాస్ రోడ్డు పక్కన కెసికాలువకు ఉత్తరం వైపున సర్వేనెంబర్ 1052ఏ లో ఉన్న 1.98 ఎకరాలను సర్వే చేసి రాళ్లను పాతించారు.1052 బిలో ఉన్న భూముల్లో నిర్మాణాలు చేసిన వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కోర్టులో సమస్య ఉందని చెప్పడంతో ఆ సర్వేనెంబర్లో సర్వే చేపట్టలేదు. 1052 సిలో ఉన్న 0.65 ఎకరాలను సర్వే చేయించి రాళ్లను పాతించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రొద్దుటూరు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, కడప ఇన్స్పెక్టర్ శివయ్య, మైదుకూరు ఈవో ప్రసాదరావు మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారులు, మైదుకూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ప్రణాళిక కార్యదర్శులతో సమీక్షా

బద్వేల్ అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త

మునిసిపాలిటీ పరిధిలోని లేఔట్ ఓపెన్ స్పేస్లు, ప్రజా ప్రయోనార్థం కొరకు వదిలిన మునిసిపల్ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. బుధవారం భవన నిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేయి సమయంలో సంబంధిత పత్రాలు సమర్పించి పొందిన ప్లాన్ ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. భవనాలు నిర్మించేటప్పుడు కంకర,సిమెంట్ ,ఇసుక మొదలగునవి రోడ్డు మీద వదలి రోడ్లను అపరిశుభ్రం చేయడంతో పాటు పాదచారులకు అసౌకర్యంగా వుండటం జరుగుతుంది. అలా చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బద్వేల్ పురపాలక సంఘములో అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు కట్టరాదన్నారు. తాత్కాలిక ఆక్రమిత నిర్మాణాలను,రోడ్డు కనిపించని విధంగా ఏర్పాటు చేసుకున్న బోర్డులు,వ్యాపార ప్రకటనలతో కూడా బోర్డులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలలో కట్టడాలను ఆక్రమించి కడితే రెవిన్యూ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని తొలగించాలన్నారు. ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, టిపిబిఓలు మరియు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన్ తేజకు నగదు రహిత చికిత్స

రాయచోటి, మార్చి 19 ప్రభాత వార్త



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు నందలూరు మండలానికి చెందిన హరి ప్రసాద్ మరియు స్వర్ణలత దంపతుల కుమారుడు నవీన్ తేజ (14) కు నగదు రహిత చికిత్స అందింది. బుధవారం ఒక పత్రికలో వచ్చిన కథనం ప్రకారం నందలూరు మండలానికి చెందిన హరిప్రసాద్ మరియు స్వర్ణలత దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు నవీన్ తేజ పుట్టిన కొద్ది రోజులకే తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వివిధ ఆసుపత్రులలో వైద్యులతో పరీక్షించగా గుండెలో రంధ్రం ఉందని శస్త్ర చికిత్స చేయాలని సూచించారని, ప్రస్తుతం తమ కుమారుడి మందులకు నెలకు 6000 రూపాయల వరకు ఖర్చు అవుతుందని తమ ఆర్థిక స్తోమత మందులు కొనడానికి సైతం కష్టంగా ఉందని తల్లిదండ్రులు తమ కష్టాన్ని తెలుపుకున్నారు. జల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బెంగుళూరులోని వైదేహి హాస్పిటల్ లో నవీన్ తేజకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద, నగదు రహిత చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ లోకవర్ధన్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా నవీన్ తేజ తల్లిదండ్రులు స్పందిస్తూ కూటమి ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్కి ఎంతో రుణపడి ఉంటామన్నారు.

## కాశినాయన క్షేత్రాన్ని సందర్శించిన నాయకులు



కాశి నాయన, మార్చి 19 ప్రభాతవార్త

కడప జిల్లా అవధూత కాశినాయన మండలం జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు పలు కట్టడాలను కూల్చి వేయడం దానిని ప్రతిపక్ష పాలక నాయకుల పర్యటనలో కాశిరెడ్డి నాయన అంశం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జ్యోతి క్షేత్రంలోని కాశిరెడ్డి నాయన ఆలయాలను సందర్శించి పర్యటిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో జ్యోతి క్షేత్రంలోని కాశీనాయన ఆలయాలలో టైగర్ జోన్ ఫారెస్ట్ ప్రాంతం కనుక అధికారులు కూల్చివేశారని దీనిని కూటమి ప్రభుత్వం పరిశీలించి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయాలని పరిరక్షించుకునేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ కేంద్ర ప్రభుత్వము మరియు అటవీ శాఖ అధికారులతో చర్చించి సొంత నిధులతో కట్టడాలను పునర్మించి ఇస్తానని మాట ఇవ్వడమే కాకుండా ఫారెస్ట్ ప్రాంతంలోని టైగర్ జోనుకు సంబంధించిన ఈ ప్రాంతంలో కాశిరెడ్డి నాయన ఆలయానికి సంబంధించి 13 ఎకరాలను జ్యోతి క్షేత్రానికి కేటాయించే విధంగా జీవో తొందర్లో వెలువడిన ఉందని భక్తులకు శుభవార్త తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు, బిజెపి కడప పార్లమెంట్ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, బీజేపీ మాజీ అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, పామురి బాలిరెడ్డి కల్లూరి దుగ్గిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి,రోశి రెడ్డి,యనమల సుధాకర్, రాంబాబు, శ్రీనాథ్ రెడ్డి, బొమ్మన విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి



ముద్దనూరు, మార్చి 19, ప్రభాతవార్త:

ఆన్లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని బుధవారం నాడు ముద్దనూరు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో సిఐ దస్తగిరి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కళాజాత బృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పరిచారు. సైబర్ మోసగాళ్ల ఉచిత ఆఫర్లు రుచి చూపించి ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తారని అటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది, కళాజాత బృందం, ఎస్ఐ శ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

చిట్వేలి, మార్చి 19, ప్రభాతవార్త:

చిట్వేలి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నేడు అనగా గురువారం ఉదయం 9 గంటల మొదలు 3 గంటల వరకు స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల సచివాలయం నందు; తిరుపతి వాసన్ కంటి ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలియపరిచారు. కంటి సమస్యలతో పాటు, కంటి శుక్ల ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రజలు సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డును తీసుకురావాలని ఆసుపత్రి యాజమాన్యం తెలియపరిచారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక లాభాలు




సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి నాగలక్ష్మి

పులివెందుల, మార్చి19, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం వల్ల రైతుకు అధిక లాభాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి అన్నారు. బుధవారం సుస్థిర వ్యవసాయ కేంద్రం సహకారంతో పులివెందుల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దారంగాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతు క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగలక్ష్మి రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.రైతులు పురుగు మందులు లేని వ్యవసాయం చేయడం వలన పెట్టుబడి తగ్గించుకొని భూసారం కాపాడుకోవడంతో పాటుగా రైతుల ఆరోగ్యం మెరుగుపరుస్తుంది అని తెలిపారు. అలాగే సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రతినిధులు మాట్లాడుతూ రైతు సంఘంలో అందుబాటులో వున్న బయో ఎరువులు,విత్తనోత్పత్తి గురించి,విత్తన రకాల గురించి తెలియజేశారు.అలాగే రైతు సంఘాల ద్వారా కలిగే ఉపయోగాలు గురించి, సేంద్రీయ ధ్రువీకరణ యొక్క ప్రాముఖ్యత , కిసాన్ మిత్ర అందిస్తున్న సేవలు గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో సుస్థిర వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### పెద్దిరెడ్డి ఆగడాలను అరికట్టడంలో

# కూటమి ప్రభుత్వం విఫలం

### -మృతుడు రామక్రిష్ణ కుటుంబానికి లక్ష ఆర్థికసాయం

### -బీసివై వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్



మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 19 ప్రభాతవార్త :

పుంగనూరు నియోజకవర్గం చంద్రమాకులపల్లె పంచాయితీ క్రిష్ణాపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కాగిత రామక్రిష్ణ వైసిపి నాయకుడు వెంకటరమణ చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ సంఘటన ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మృతుడు రామక్రష్ణ కుటుంబాన్ని బుధవారం బీసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్ మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.1లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొన్నట్లు ఆరోపించారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి అధికార దర్పంతో చేసిన దోపిడీలు, హత్య రాజకీయాలపై ఆరోపణలు వచ్చినా సాక్షాదారాలు ఉన్న కూటమి ప్రభుత్వం మాజీ మంత్రి, ఆయన కుటుంబసభ్యుల మీద ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలనో ఎక్కడా లేని విధంగా పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇప్పటికీ వైసిపి ప్రభుత్వ విధానాలే అమలు అవుతున్నాయన్నారు. చంద్రబాబు, పెద్దిరెడ్డిలు చీకటి ఒప్పందం వల్ల రామక్రిష్ణ లాంటి కార్యకర్తలు ఎందరో బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరచి పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు అరాచకాలను అదుపు చేయాలని ఆయన కోరారు. అనంతరం మృతుడు రామక్రిష్ణ కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని తెలిపారు.





## వేరుకుళ్లు తెగుళ్లకు నివారణోపాయాలు

పెండ్లిమర్రి, మార్చి 19, ప్రభాతవార్త:




మండలంలోని చీమల పెంట, నందిమండలం గ్రామాల్లో జిల్లా ఉద్యానాధికారిణి సుభాషిణి పర్యటించి నిమ్మ చెట్లు చనిపోకుండా వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు ముందు జాగ్రత్తగా ట్రైకోడెర్మా 25 ఎంఎల్ మరియు సూడోమొనాస్ 25 ఎంను 200 లీటర్ల నీటిలో కలిపి చెట్టు పాదు తడిసేటట్లు పోయాలన్నారు. అలాగే ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బెండిజం 2 గ్రా/లీ మందును చెట్టు మొదలులో పోయాలని తెలిపారు. అలాగే ఎగిరే పేను నియంత్రణ చర్యలు తెలిపారు. మామిడిలో ఫ్రూట్ కవర్స్ కచ్చితంగా వాడి మంచి నాణ్యమైన దిగుబడులు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానాధికారి రెడ్డయ్య, రైతు సేవా కేంద్ర సిబ్బంది వినోద్, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

## మామిడి పూతపై జాగ్రత్తలు పాటించండి

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు.

రైల్వే కోడూరు మార్చి 19 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలో ఉన్న మామిడి రైతులు సంబంధిత మామిడి పూత పిందె దశలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. బుధవారం మండలంలోని అనంతరాజుపేట ఆర్టికల్చర్ కళాశాలలో మామిడి పూత పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులు తదితర వాటిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రైతులకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతి రైతు ఫ్రూట్ కవర్స్ వినియోగం మార్కెటింగ్ పై రైతు శిక్షణ తదితర వివరాలను రైతులకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ కె ఎం యువరాజు మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులు పొందడానికి సమగ్ర పోషణ నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. రైతులు రసాయన ఎరువులు వాడగానే తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాల్సిందిగా రైతులకు సూచించారు. కీటక విభాగం సహాధ్యాపకులు డాక్టర్ శారద మాట్లాడుతూ తేనె మంచు పొరుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తెలియజేశారు. ముఖ్యంగా మామిడికాయలకు ఉపయోగించే కవర్స్ ను ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్నామని ప్రతి రైతు దగ్గరలోని రైతు కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు రాజంపేట ఉద్యాన శాఖ అధికారులు వెంకట భాస్కర్ సురేష్ బాబు కోడూరు వ్యవసాయ అధికారి సుధాకర్ రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు కోడూరు రాజంపేట నియోజకవర్గాల్లోని ఏడు మండలాలకు 310 మంది రైతులు పాల్గొన్నారు.



## మంత్రి ప్రకటనపై హర్షం

ఒంటిమిట్ట మార్చి 19 ప్రభాతవార్త

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఒంటిమిట్ట అభివృద్ధి పనులపై చేసిన ప్రకటనపై రాష్ట్ర మాజీ డైరెక్టర్లు మోదుగుల పెంచలయ్య కొమర వెంకట నరసయ్యలు హర్షం వ్యక్తం చేశారు బుధవారం సాయంత్రం స్థానిక హరిత హోటల్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రసాద ప్రోగ్రాం కింద అలాగే రాష్ట్ర ప్రభుత్వ టెంపుల్ టూరిజం కింద ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని రాష్ట్రంలో ఒక పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించడం సంతోషకరమన్నారు 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం 34 కోట్ల రూపాయల వ్యయంతో ఒక టీఎంసీ కెపాసిటీ కలిగిన ఒంటిమిట్ట చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపట్టడం జరిగింది. 2015 నుంచి 19 వరకు టిడిపి హయాంలో ఒంటిమిట్ట చెరువుకు సోమశిల బ్యాక్ వాటర్ నుంచి నీరు నింపడం జరిగింది. కాగా 2019 నుంచి 24 వరకు ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వ పెద్దలు కడప జిల్లా ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపేందుకు అవసరమైన మెయింటెనెన్స్ నిధులు కూడా మంజూరు చేయించ లేకపోవడంతో ఒంటిమిట్ట చెరువు ఎత్తిపోతల పథకం మూలన పడింది. 1989 లో బండారు రత్నసాభాపతి హయాము నుండి పసుపులేటి బ్రహ్మయ్య హయాము లో ఒంటిమిట్ట చెరువుకు నిధులు కేటాయించాలని పలుమార్లు టిడిపి నేత చంద్రబాబు గారికి పదేపదే వినతి వివరాలు సమర్పించిన కారణంగా 2015లో చంద్రబాబు నాయుడు 34 కోట్ల రూపాయలు కేటాయించి శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడం జరిగింది. ఒంటిమిట్ట పర్యాటక హబ్ గా తీర్చిదిద్దాలంటే ఒంటిమిట్ట చెరువులో నిండుగా నీరు ఉంటే ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండటమే కాకుండా పర్యాటక కేంద్రంగా బోటింగ్ ఏర్పాటు చేస్తే అవకాశం ఉంటుంది. శ్రీరామ ఎత్తపోతల పథకం పంపు హౌస్ పంపు ప్రారంభం నుండి కోట పాడు కనుమ వరకు పదే పదే పైప్ లైన్ నీటి ఒత్తిడి కారణంగా పగిలిపోతున్నందున దీన్ని నివారణకు గాను 11 కోట్ల రూపాయల వ్యయంతో మూడు కిలోమీటర్ల మేర ఇనుప పైపులై నిర్మాణం చేపడితే ఒంటిమిట్ట చెరువుకు రెండు నెలల్లో నీరు నింపవచ్చని ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నివేదికలు పంపియున్నారు. ఈ నివేదికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి ద్వారా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కి ఇప్పటికే అందించడం జరిగిందని వారు అన్నారు. అలాగే ఇక్కడ 100 పడకల గలిగిన రెండు యాత్రికుల వసతి భవనాలు వెంటనే నిర్మిస్తే యాత్రికులు ఆకర్షితులు అవుతారని ఈ ప్రాంతం పర్యాటక హబుగా తయారవుతుందని వారు తెలిపారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చేసిన ప్రకటన పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వ కార్యదర్శి మోదుగుల నరసింహులు రాజంపేట నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుస్కూల్లో మంత్రి రామ్ప్రసాద్రెడ్డి జన్మదిన వేడుకలు

మదనపల్లె, మార్చి 19 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుధవారం రాష్ట్ర రవాణా, క్రీడల శాఖామంత్రి మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెలుగు స్కూల్ సెక్రటరీ ఎం.ఉదయమోహన్రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. కేక్కట్చేసి వృద్ధులకు, పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. మంత్రి సోదరుడు లక్ష్మి ప్రసాద్రెడ్డి జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు. డాక్టర్ పి.ఆర్యశంకర్ మాట్లాడుతూ మంత్రి జన్మదిన వేడుకలు వెలుగుస్కూల్లో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం చిన్నారులు, వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్టివి సిర్వేరి శరణ్కుమార్, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటి, సిబ్బంది పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం